www.aksharavelugu.com

# అక్షర వెలుగు

జనం కోసం - మన అక్షరం

తెలుగు దిన పత్రిక

మంగళ వారం

10. 05. 2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

సంపుటి - 01, సంచిక-74

పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ :
గోసుకొండ పృధ్విరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

Mail: aksharavelugudaily@gmail.com

8985893382



## రాష్ట్రపతి ఎన్నికలపై ఉమ్మడి వ్యూహం ఏదీ ?

విపక్షాల్లో నేటికీ కానరాని ఐక్యత ● కనీస ఉమ్మడి కార్యాచరణ కరవు

**న్యూఢిల్లీ, మే 9 (అక్షర వెలుగు):** రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పదవీకాలం జులై 24తో ముగుస్తుంది. అంతకు ముందే కొత్త రాష్ట్రపతిని ఎన్నుకోవాల్సి ఉంటుంది. రాజ్యసభ, రాష్ట్ర శాసనసభలకు ఉప ఎన్నికలను నిర్వహించడం ద్వారా, రాష్ట్రపతిని ఎన్నుకునే ఎలక్టోరల్ కాలేజీలో ఖాళీలను భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం ప్రయత్నిస్తోంది. రాష్ట్రపతి ఎన్నికల్లో మెజారిటీకి అవసరమైనన్ని ఓట్లు ఎన్‌డిఎకు లేవు. ప్రతిపక్షాలన్నీ ఐక్యమైతే ఎన్‌డిఎ అభ్యర్థి గెలుపు కష్టమే. అయితే ప్రాంతీయపార్టీలను చ్చికచేసుకోవడం ద్వారా ఎప్పటికప్పుడు అధికారపార్టీ విజయం సాధిస్తోంది. ఇప్పుడు మోడీని వ్యతిరేకిస్తున్న వారు ఏ మేరకుతమ వ్యతిరేకతను కాపాడుకుంటారో చూడాలి. విపక్షాల ఐక్యత గురించి మాట్లాడుతున్న పార్టీలు ఇప్పటి వరకు తమ అభిప్రాయాలను వెల్లడించలేదు. రాష్ట్రపతి ఎన్నికల్లో అనుసరించే వ్యూహం గురించి కానీ, ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టే విషయంలో గానీ చర్చించడం లేదు. దీనిని బట్టి మళ్లీ కప్పల తక్కెడ రాజకీయాలు తప్పేలా లేవు. జమ్ము కాశ్మీర్‌లో శాసనసభ లేకపోవడంతో జులైలో జరగనున్న రాష్ట్రపతి ఎన్నికల్లో పార్లమెంటు సభ్యుని ఓటు విలువ 708 నుంచి 700కి తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. జనాభా లెక్క ఆధారంగా ప్రతి ఎంపి, ఎమ్మెల్యే ఓటును గణిస్తారు. ఢిల్లీ, పుదుచ్చేరి,

2వ

# గ్యాస్ ధరలపై మహిళా కాంగ్రెస్ ఆందోళన

గాంధీభవన్ నుంచి ర్యాలీ



**హైదరాబాద్, మే 9 (అక్షర వెలుగు):** డీజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యవసర ధరల పెంపునకుఎ నిరసనగా మహిళా కాంగ్రెస్ నేతలు రోడ్డెక్కారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలంటూ ఆందోళన నిర్వహించారు. గాంధీ భవన్ నుంచి మొజాంజాహి మార్కెట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. నిత్యవసర ధరలు పెంచి కేంద్ర సర్కార్ పేదల నడ్డి విరిచిందని మహిళా కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. ఖాళీ గ్యాస్ సిలిండర్లతో ప్రదర్శననిర్వహించారు. మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెంచిన గ్యాస్ ధరలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ధర్నా నిర్వహించారు. ఖాళీ గ్యాస్ బండలను పెట్టి వినూత్న నిరసన తెలిపారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలన్నారు. పెంచిన గ్యాస్ ధరలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## 14న బండి ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు



- భారీగా జన సమీకరణపై నేతల దృష్టి
- పార్టీ సత్తా చాటేలా..రాహుల్ సభను మించేలా సమీకరణ

**హైదరాబాద్, మే 9 (అక్షర వెలుగు):** తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ పార్టీ కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ చీఫ్, ఎంపీ బండి సంజయ్ చేపట్టిన రెండో దశ ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభను భారీ ఎత్తున నిర్వహించేందుకు బీజేపీ శ్రేణులు కసరత్తుచేస్తున్నాయి. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 14న ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు సభను మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో నిర్వహించనున్నారు. అయితే..ఈ సభకు కేంద హోంశాఖ మంత్రి అమిత్ షా రానుండడంతో ఈ సభ మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. బహిరంగ సభకు భారీగా జన సమీకరణతో సత్తా చాటేందుకు తెలంగాణ బీజేపీ సిద్ధమైంది. బూత్ అధ్యక్షుడు సహా ప్రతి పోలింగ్ బూత్‌కు 0 మంది చొప్పున కార్యకర్తలు జన సమీకరణ చేసే దిశగా బీజేపీ నేతలు కార్యకర్తలకు

3వ

## తదుపరి రాష్ట్రపతి అభ్యర్థి ఎవరో

- కెసిఆర్ నిర్ణయంపై బిజెపి ఆరా
- కెసిఆర్‌కు గాలం వేసేపనిలో పార్టీ నేతలు
- అవసరమైతే ఉపరాష్ట్రపతి పదవి ఎర ?



**న్యూఢిల్లీ, మే 9 (అక్షర వెలుగు):** దేశ ప్రథమ పౌరుడు రామ్‌నాథ్ కోవింద్ పదవీ కాలం జూలై 25తో ముగియ నుంది. ఈ నేపథ్యంలో తదుపరి 15వ రాష్ట్రపతి ఎవరు అనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఇప్పుడు అందరి దృష్టి తెలంగాణ సిఎం కెసిఆర్‌పై పడింది. ఈ దఫా కెసిఆర్ స్వతంత్రంగానే నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. గత ఎన్నికల్లో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కెసిఆర్ బేషరతుగా మద్దతు ఇచ్చారు. ఇద్దరినీ గెలిపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కెసిఆర్ మద్దతు లేకుండా ముందుకు సాగడ కష్టమే. అలాగే కేంద్రానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కెసిఆర్ ఏ మేరకు మద్దతు ఇస్తారన్నది కూడా అనుమానంగా ఉంది. విపక్షాలను ఐక్యం చేసి పోరాడాలనుకుంటున్న కెసిఆర్ ఉమ్మడి అభ్యర్థిని నిలబెడతారా అన్నది కూడా ముఖ్యమే. కాంగ్రెస్‌తో కలిసే ప్రసక్తి లేదు కనుక ఇతర ప్రాంతీయపార్టీలతో కలసి నడుస్తారా అన్నది కూడా చర్చసాగుతోంది.అయితే విపక్షాలు కూడా ఎలాంటి సంకేతాలు ఇవ్వడంలేదు. వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సూచనల మేరకు మాత్రమేకెసిఆర్ నడుచుకునే అవకాశాలు ఉన్నాయి. రామ్‌నాథ్ కోవింద్‌ను అభ్యర్థిగా ప్రకటించినప్పుడు ప్రధాని మోదీ స్వయంగా తెలంగాణ సీఎం కేసీఆర్‌తో మాట్లాడారు. ఇప్పుడు టీఆర్ఎస్‌కి 103 మంది ఎమ్మెల్యేలు, 14 మంది ఎంపీలు ఉన్నారు. దీంతో ఈ పార్టీ వైఖరిపై బీజేపీలో గుబులు నెలకొన్నట్టు తెలుస్తోంది. దీనికి ఎంఐఎం ఓట్లు కూడా జతకానున్నాయి. ఒకవేళ కెసిఆర్‌కుఉపరాష్ట్రపతి పదవి కట్టబెట్టాలనుకుంటే విపక్ష పార్టీల్లో కూడా ఏకాభిప్రాయం రావచ్చని అంటున్నారు. ఇందుకు తమిళనాడు, మహారాష్ట్ర,కేరళనేతలు అంగగీకరించవచ్చనే అభిప్రాయం ఉంది. మరోవైపు రాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి ఎంపికను కష్టసాధ్యం చేయాలంటే ఎన్డీఏతర పార్టీలన్నీ కలిసి ఒక బలమైన అభ్యర్థిని ఎంపిక చేయవలిసి ఉంటుందని

3వ

# జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రుల శ్రీకారం

- సాధారణ ప్రసవాల బాధ్యత వైద్యులదే
- మహిళల కూడా దీనికే ఓటేయాలి
- సిజేరియన్లు తగ్గించాలన్న మంత్రి హరీష్ రావు

**జయశంకర్ భూపాలపల్లి, మే 9 (అక్షర వెలుగు):** దేవుడు ప్రసాదించిన సాధారణ ప్రసవాలకే అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు. ఇందులో వైద్యులతో పాటు, మహిళలదికూడా ప్రధాన బాధ్యతని అన్నారు. ఫలానా రోజే తనకు డెలివరీ కావాలని మీా అంతట మీరే సిజేరియన్లు చేయించుకుంటే ఆ దేవుడు కూడా ఏం వరమివ్వడని హరీశ్‌రావు అన్నారు. డెలివరీల కోసం ముహూర్తాలు పెట్టుకోవడం సరికాదన్నారు. గర్భిణీల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి స్పష్టం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రూ. 102 కోట్లతో చేపట్టిన పలు పనులకు మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. రూ. 55 కోట్ల వ్యయంతో 200 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేశామని తెలిపారు. రూ. 6 కోట్లతో రేడియోలజీ, పాథాలజీ ల్యాబ్స్‌ను

3వ



- కాంగ్రెస్‌లో ఓటుకు నోట యువ్వారం
- బిజెపిలో సీటుకు ఓటు వ్యవహారం
- ఇరు పార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి హరీశ్
- జెపి నడ్డాకాదు..అవినీతికి అడ్డా అని విమర్శలు

## కామారెడ్డి ఘటనలో పోస్ట్ మార్టమ్‌పూర్తి



**హైదరాబాద్, మే 9 (అక్షర వెలుగు):** కామారెడ్డిలో ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి పోస్టుమార్టం పూర్తయింది. పోస్టుమార్టం అనంతరం 9 మృతదేహాలనూ పోలీసులు వారి కుటుంబీకులకు అప్పగించారు. ప్రమాదంలో గాయపడ్డవారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా.. మిగిలిన 14 మందికి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు.

- బంధువులకు శవాలు అప్పగింత
- ఘటనపై స్పీకర్, మంత్రివేముల, కవిత దిగబ్రంతి
- ప్రమాద మృతులకు 2లక్షల పరిహారం ప్రకటించిన ప్రధాని మోడీ

3వ

## 20న 'మ్యూజియం' ఉచిత సందర్శన

**హైదరాబాద్, మే 9 (అక్షర వెలుగు):** అంతర్జాతీయ మ్యూజియం వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 20న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సాలార్జంగ్ మ్యూజియం తెరిచి ఉంటుందని... ఆ రోజు చిన్నారులు, అనాథ పిల్లలకు ఉచితంగా ప్రవేశం కల్పిస్తున్నట్లు మ్యూజియం డైరెక్టర్ డాక్టర్ ఎ.నాగేందర్ రెడ్డి తెలిపారు. ఉచిత ప్రవేశం కోసం ముందస్తు సమాచారం ఇవ్వడంతో పాటు లిస్టు అందజేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉద్యోగ సాధనే లక్ష్యం కావాలి

యువత చదువు పైనే దృష్టి సారించాలి: కెటిఆర్

**మహబూబ్‌నగర్, మే 9 (అక్షర వెలుగు):** నిరుద్యోగ యువత ఉద్యోగాలు లక్ష్యంగా అకుంఠిత దీక్షతో తమ చదువులు కొనసాగించాలని మంత్రి కేటీఆర్ సూచించారు. ప్రభుత్వం ఉద్యోగ ప్రకటన విడుదల చేసినందున వారంతా ఉద్యోగాల సాధనలో నిమగ్నం కావాలన్నారు. రాబోయే ఆరు నెలల పాటు సోషల్ మీడియాకు దూరంగా ఉండి సీరియస్‌గా ప్రిపరేషన్ పూర్తి చేసి ఉద్యోగాలు సాధించాలని మంత్రి కేటీఆర్ సూచించారు. సోమవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎక్స్పో ప్లాజా వద్ద




3వ

- బిజెపి పచ్చిఅబద్దాలతో ప్రచారం
- పాలమూరు పచ్చబడుతుంటే ఏడుపు
- కృష్ణాజలాల్లో ముందు వాటా తేల్చండి
- పాలమూరు ప్రెజెక్టుకు జాతీయహోదా ఇవ్వండి
- బిజెపి తీరుపై మండిపడ్డ మంత్రి కెటిఆర్
- 200మంది రైతులకు భూయాజమాన్య హక్కు
- రైతులకు హామీ ఇచ్చిన మంత్రి కెటిఆర్
- మల్టీ నేషనల్ కంపెనీలకు కేంద్రంగా హైదరాబాద్
- గ్రిడ్ డైనమిక్స్ ఏర్పాటుతో వెయ్యిమందికి ఉపాధి: కెటిఆర్

3వ

## నిస్వార్థ యోధుడు.. గోపాలకృష్ణ గోఖలే !




**న్యూఢిల్లీ, మే 9 (అక్షర వెలుగు):** దేశం కోసం ప్రాణాల్ని సైతం లెక్క చేయకుండా ఉద్యమాలకి ఊపిరి పోసిన ఎందరో సమరయోధుల్లో గోపాల కృష్ణ గోఖలే ఒకరు. నేటి తరంలో చాలామంది ఈ పేరు కూడా విని ఉండరు. కానీ, ఆయన నాయకత్వ పటిమ గురించి ఒక్కసారి చదివితే

3వ

## గీతా ఆర్ట్స్ ముందు మహిళా ఆర్టిస్ట్ నిరసన



**హైదరాబాద్, మే 9 (అక్షర వెలుగు):** జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45వద్ద గీతా ఆర్ట్స్ కార్యాలయం ముందు మహిళా ఆర్టిస్టు ధర్నాకు దిగింది. గీతా ఆర్ట్స్ వారు తనకు డబ్బులు ఇవ్వాలంటూ ఆమె నిరసన వ్యక్తం చేసింది. అర్ధ నగ్నంగా నిరసన తెలుపుతున్న మహిళను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతంలో కూడా నిర్మాత బన్నీ వాసు తనను మోసం చేశాడని, సినిమాల్లో అవకాశం ఇస్తానని తనను నమ్మించి లైంగికంగా దాడి చేసి మోసం చేశాడని సునీత బోయ అనే మహిళ ఆర్టిస్టు ఫిలిం ఛాంబర్ వద్ద నిరసన వ్యక్తం చేసిన విషయం

## కులమతాలే అడ్డుగోడలు: కెటిఆర్



**హైదరాబాద్, మే 9 (అక్షర వెలుగు):** యంగ్ ఇండియా కల సాకారం కావాలంటే.. కుల, మతాలను పక్కన పెట్టాలని మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా సూచించారు. ఆ తర్వాత ప్రపంచంలోని అత్యుత్తమైన వాటితో పోటీ పడాలని విజ్ఞప్తి చేశారు. డెవలప్‌మెంటల్ నేషనలిజమ్ యువత ఎంజెడాగా ఉండాలని కేటీఆర్ పేర్కొన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే సముచిత స్థానంలో నిలిపేందుకు దారులను వెతుక్కోవా లన్నారు. ఇది ఇప్పటికీ కాకపోతే ఎప్పటికీ కాదు అని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇవే అమన అభివృద్ధికి విఘాతంగా పరిణమించాయన్నారు.

## అమిత్ షా సమక్షంలో బిజెపిలోకి కొండా ?



**హైదరాబాద్, మే 9 (అక్షర వెలుగు):** అమిత్ షా పర్యటనరోజు మాజీ ఎంపికొండా విశ్వేశ్వర్ రెడ్డి గులాబీ దళంలోచేరు అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే బిజెపిలోచేరుతానని ప్రకటించారు. రేవంత్‌రెడ్డి తనను కలుస్తారన్న వార్తలు అవాస్తవమని మాజీ ఎంపీ

3వ

# సంపాదకీయం

## పాలకుల దుష్ప్రచారాలను నిలదీయాలి !

సోషల్ మీడియాలో నిత్యం ప్రధాని నరేంద్ర మోడీ గురించి గొప్పలు బహుళ ప్రచారంలో ఉన్నాయి. ఆయన తుమ్మినా దగ్గినా అదో విజయంగా ప్రచారం సాగుతోంది. ఆయన అనేక విజయాలు సాధించినట్లు చెబుతున్నారు. మోడీ వచ్చిన తరవాత దేశం దశదిశ మారిందన్న ప్రచారం విపరీతంగా ఉంటోంది. అలాగే ఆయన మాత్రమే ఈ దేశాన్నిఉద్ధరించాడన్న ప్రచారం జోరుగా సాగుతోంది. భారత్ కోసం పుట్టిన వర పుత్రుడని ప్రచారం చేస్తున్నారు. ఏ దేశం వెళ్లినా..ఏ దేశాధినేతతో మాట్లాడినా.. ఏదైనా శంకుస్థాపన చేసినా..ఏ ప్రారంభోత్సవం చేసినా ఆహా ఓహో అంటూ పుంఖానుపుఖాలుగా ప్రచారాలు వస్తున్నాయి. ఇంతకీ ఏం జరిగిందో ఎక్కడా చర్చ జరగదు. బ్రహ్మాండంగా దేశాన్ని నడిపిస్తే పార్లమెంటులో చర్చించరు. రైతుల కోసం అంటూ ప్రవేశ పెట్టిన సాగు చట్టాలపైనా చర్చించరు. రైతుల ఆదాయాన్ని రెట్టింనపు చే÷-తామని చెప్పి వరానిఇ వంచించినా చర్చించరు. జిఎస్టీ పేరుతో పన్నులు బాదుడుపైనా చర్చించరు. నిజానికి మోడీ అధికారంలోకి వచ్చాక పార్లమెంటులో చర్చ అన్నది పక్కకు పోయింది. ఏ అంశమైనా సోషల్ మీడియా ప్రచారం తప్ప చట్టసభల్లో చర్చించరు. లక్షన్నర కోట్లకు పైగా జిఎస్టీ వసూళ్లు అమోఘం అంటున్నారు. నిజానికి అంతగా ముక్కుపిండి వసూలు చేస్తున్న తీరుపై చర్చించరు. జిఎస్టీతో ప్రజలు ఏ విదంగా పీల్చిపిప్పిచేయబడుతున్నారో చెప్పరు. నిర్మాణరంగం కుదేలయ్యింది. వ్యవసాయరంగం కుదేలయ్యింది. ఆర్థికరంగం అంతకుమించి కుదేల య్యింది. అయినా అదీ చర్చించరు. ఉద్యోగ ఉపాధి రంగాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటిపైనా సోషల్ మీడయాలో ప్రచారం జరగదు. ఎడాపెడా పెట్రో ధరలు పెంచుతూ పోతున్నా..దాని వల్ల కలుగుతున్న విపరిణామాలను చర్చించరు. గ్యాస్ ధరలు సామాన్యులకు భారంగామారినా చర్చ చేయరు. అభూత కల్పనలను జోడించి చేస్తున్న చర్చల వల్ల బిజెపిని, మోడీ అతిగా చూపిస్తూ భారత్ బ్రహ్మాండం అంటూ చూపుతున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. అయోధ్య, కాశీ ఆలయాలను పునరుద్దరించడం అవసరమే. కానీ అవే తిండిపెట్టవని గుర్తించడం లేదు. తిండిపెట్టి, దేశయువతకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, రైతులకు గిట్టుబాటు ధరలు దక్కేలా వ్యవసాయాన్ని చేసే ఆలోచన ఏదీ మోడీ బృందానికి లేదు. ఎంతసేపు ఆదానీ అంబానీలకు దోచిపెట్టడం, వారిని మరింత సంపన్నులగా తీర్చిదిద్దే పనులు చేపట్టడం మినహా చేస్తున్న ఘనకార్యాలు ఏవీ లేవు. నిజానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అప్పులకుప్పగా మార్చేసింది. గడిచిన 8 ఏండ్లలో ఏటా సగటున రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసింది. ఫలితంగా 67 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో తీసుకొన్న అప్పుల కన్నా 8 ఏండ్ల మోదీ పాలనలో తీసుకొన్న అప్పులే ఎక్కువయ్యాయి. ఎడాపెడా అప్పులు చేసిన ఘనత నరేంద్ర మోదీ దేనన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌పై పన్నులు, సెస్సుల రూపంలో ప్రజల ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఇలా వచ్చిన డబ్బును ఏం చేస్తున్నారని అడిగితే.. గత ప్రభుత్వాలు చేసిన అప్పులను తీర్చేస్తున్నామంటూ సామాజిక మాధ్యమాల్లో పుంఖానుపుంఖాలుగా ప్రాచరం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఆరితేరారు. మరి మోదీ ప్రభుత్వం ఈ ఎనిమిదేండ్ల లో చేసిన 80 లక్షల కోట్ల అప్పుతో చేసిన ఘనకార్యాలేంటో బీజేపీ నేతలు చెప్పగలరా అంటే సమాధానం రాదు. దేశవ్యాప్తంగా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు సహా 18 మెగా ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.5 లక్షల కోట్ల అంచనా ఖర్చుతో పునాదిరాళ్లు తమ పేర్లతో వేసుకొన్నారు. వాటికి పెట్టుకొన్న గడువు కూడా తీరిపోయింది. ఒక్క తట్టెడు మట్టితీసిన పని కూడా జరుగలేదు. రూ.80 లక్షల కోట్ల అప్పుల సంగతి దేవుడెరుగు.. ఏటా రూ.3 లక్షల కోట్లు పెట్రో బాదుడుతోనే వసూలు చేస్తున్నారు. ఇవన్నీ ఏమయ్యాయంటే.. రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలని సుద్దు చెబుతారు. దారుణంగా అప్పులు చేస్తున్న తీరు ఒక వైపు అయితే...జిఎస్టీ పేరుతో వసూళ్లు చేస్తున్న పన్నులు మరోవైపు గుట్టలుగా పెరుగుతున్నా సామాన్యలకు ఉపశమనం కలిగించే పని ఒక్కటంటే ఒక్కటి కూడా చేయడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని స్థాయిలో మోదీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై పన్నుల భారం మోపింది. మొత్తంగా ఈ ఏడేండ్లలో రూ.16.7 లక్షల కోట్లు వసూలు చేసింది. పన్నుల వసూళ్లలోనూ ముక్కుపిండి వసూల్లు చేయడమంటే ఇదేమరి.ప్రస్తుతం పెంచిన పన్నులతో వచ్చిన డబ్బును గత పాలకులు చేసిన అప్పులు తీర్చేందుకు వాడుతున్నా మంటూ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నది. ఈ నకిలీ వార్తలను దేశవ్యాప్తంగా గ్రామగ్రామానికి చేరేలా బీజేపీ ప్రచారం ముమ్మరం చేసింది. ప్రధానిగా నరేంద్రమోదీ 2014లో అధికారంలోకి రాకముందు కేంద్రం చేసిన మొత్తం అప్పు రూ.55.87 లక్షల కోట్లు. మోదీ తన ఎనిమిదేండ్ల పాలనలో రూ.80 లక్షల కోట్లు అదనంగా అప్పులు చేశారు. సగటున ఏటా రూ.10 లక్షల కోట్లు అన్నమాట. ఈ లెక్కన ప్రతి నెల మోదీ ప్రభుత్వం తీసుకొన్న సగటు రుణం రూ.83,341 కోట్లు. 2014లో కేంద్రానికి వచ్చిన ఆదాయంలో పెట్రోల్, డీజిల్‌పై వచ్చిన పన్నుల వాటా 5.4 శాతంగా ఉండగా, 2020-21 నాటికి అది 12.2 శాతానికి పెరింగింది. నేడు ఒక్క వంటగ్యాస్ సిలిండర్‌కు పెడుతున్న ఖర్చుతో మోదీ మొదటిసారి ప్రధాని అయినప్పుడు రెండు సిలిండర్లు వచ్చేవి. చమురు ధరల పెంపుతో కేంద్రం ఏటా రూ.3 లక్షల కోట్లను ప్రజల ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నా..పట్టించుకోక పోవడం అన్న సూత్రాన్ని అవలంబిస్తున్నారు. ఎదురుదాడి చేస్తున్నారు. రాష్ట్రాల్లో అభివృద్ధి అంతా తమ చలువేనని చాటుకుంటున్నారు. సిగ్గూఎగ్గూ లేకుండా ప్రజలను జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నారు. దీనికి చరమగీతం పాడకుంటే నష్టపోయేది ప్రజలే. ప్రజలు దీనిని నిరసించాలి. ఎక్కడిక్కడ నిలదీయాలి. సోషల్ మీడియా విష ప్రచారాలను పసిగట్టాలి. ఎక్కడి కక్కడే ఎదురుదాడి ప్రారంభించాలి. తిప్పికొట్టాలి. అప్పుడే ప్రజలు విజయం సాధిస్తారు. అలాగే విపక్ష పార్టీల దుష్ప్రచారాలనుకూడా నిలదీయాలి.ప్రభుత్వాలు ఎవరివన్నది కాకుండా నిజానిజాలను చర్చించాలి. అందుకు సోషల్ మీడియా వేదిక కావాలి. ప్రజలకు మంచీ చెడులను వివరించగలగాలి.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# రుణగ్రహీతలపై అదనపు భారం

### పెరిగిన రెపోరేటుతో వడ్డీలకు రెక్కలు



**న్యూఢిల్లీ, మే 9 (అక్షర వెలుగు):** ఇప్పటికే ధరల మోతతో కుదేలయిన సామాన్యులకు రిజర్వ్ బ్యాంకు కీలక రెపో రేటు పెంపు భారంగా మారబోతున్నది. దీంతో బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు సైతం రుణ రేట్లను పెంచడం ప్రారంభించాయి. మొత్తంగా వడ్డీరేట్లు మరింత బారం కానున్నాయి. ఇప్పటికే రెండున్నరేళ్ల కరోనా దెబ్బలతో విలవిల్లాడుతున్న జనానికి కొత్త వాయింపులు మొదలయ్యాయి. ప్రైవేటురంగ గృహ రుణాల దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ తన బెంచ్‌మార్క్ లెండింగ్ అంటే రుణాలు రేట్లను 30 బేసిస్ పాయింట్లు (0.30 శాతం) పెంచుతున్నట్టు ప్రకటించింది. దీంతో రుణ గ్రహీతలపై ఈ మేరకు అదనపు భారం పడనుంది. ప్రభుత్వరంగ ఇండియన్ బ్యాంకు సైతం 0.40 శాతం రేట్లను పెంచుతున్నట్టు ప్రకటించింది. దీనికంటే ముందు ఐసీఐసీఐ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా సైతం వడ్డీ రేట్లను పెంచుతూ నిర్ణయాలు ప్రకటించడాన్ని గమనించాలి. అనూహ్యంగా ఆర్‌బీఐ రెపో రేటును 0.40 శాతం పెంచుతున్నట్టు గత వారం ప్రకటించడం తెలిసిందే. అలాగే, సీఆర్ఆర్‌ను 0.50 శాతం పెంచింది. రిటైల్ ప్రైమ్ లెండింగ్ రేట్ (ఆర్‌పీఎల్ఆర్)ను గృహ రుణాలపై 30 బేసిస్ పాయింట్లు పెంచినట్టు హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ నిర్ణయం ఈ నెల 9 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. కొత్తగా రుణాలు తీసుకునే వారికి 7 శాతం నుంచి 7.45 శాతం మధ్య రేట్లను అమలు చేయనున్నట్టు ప్రకటించింది. ఇప్పటికే రుణాలు తీసుకున్న వారికి 0.30 శాతం పెంపు అమలవుతుందని హెచ్‌డీఎఫ్‌సీ తెలిపింది. ప్రస్తుతం గృహ రుణాలపై ఈ సంస్థ 6.70?7.15? మధ్య రేట్లను అమలు చేస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ తన రుణాలకు మూడు నెలల సైకిల్‌ను అమలు చేస్తుంటుంది. అంటే ప్రతి మూడు నెలలకు ఒకసారి రుణాలపై రేట్లు మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా సవరణకు గురవుతుంటాయి. ఇండియన్ బ్యాంకు రెపో అనుసంధానిత లెండింగ్ రేటును 0.40 శాతం పెంచుతున్నట్టు ప్రకటించింది. ఈ నెల 9 నుంచి పెంపు అమల్లోకి వస్తుందని తెలిపింది. రెపో రుణాల రేట్లు ఆర్‌బీఐ రెపో రేటును సవరించిన ప్రతిసారీ మార్పునకు లోనవుతాయి. బ్యాంకు అస్సెట్ లయబిలిటీ మేనేజ్‌మెంట్ కమిటీ రెపో రేటుకు లింక్ అయిన అన్ని రుణాల రేట్లను సమీక్షించింది. రెపో రేటును 4 శాతం నుంచి 4.40 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుందని ఇండియన్ బ్యాంకు ప్రకటన విడుదల చేసింది. ఇప్పటికే ఉన్న రుణాలపైనా సవరింపులు వర్తిస్తాయి. దీంతో రుణగ్రహీతలపై మరింత భారం పడనుంది.

# వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

హైదరాబాద్‌లో ఒకరు.. మంచిర్యాలలో ఇద్దరు మృతి


మరో ఘటనలో అన్న మృతిని తట్టుకోలేక తమ్ముడు మృతి

**హైదరాబాద్, మే 9 (అక్షర వెలుగు):** వేర్వేరు ప్రమాదాల్లో మరో ముగ్గరుమృతిచెందారు. ఆదివారంనాటి కామారెడ్డి ఘటన మరవక ముందే మరో ముగగ్గరు ప్రమాదాల్లో మరణించారు. హైదరాబాద్ నగరంలోని దుండిగల్ గాగిల్లాపూర్ చౌరస్తాలో సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ మీద వెళ్తున్న వ్యక్తిపైకి లారీ దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు సంగారెడ్డి జిల్లా కొర్లకుంట గ్రామానికి చెందిన స్వామి(34)గా గుర్తించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మంచిర్యాల జిల్లాలో జైపూర్ చెక్ పోస్టు అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్‌ను లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే ఒకరంటే ఒకరికి ప్రాణంగా ఎదిగిన ఇద్దరు అన్నదమ్ములు ప్రాణాలు వదిలారు. ఇద్దరిలో ఒకరంటే ఒకరికి ప్రాణం. ఏ ఒక్కరూ ఆపదలో ఉన్న ఒకరికొకరు సహాయం చేసుకుంటారు. ఇద్దరి కష్టాలు ఒకటేనని భావించి ముందుకు వెళ్తుంటారు. అలాంటి అన్నదమ్ములు ఒకేసారి అనంతలోకాలకు వెళ్లారు. అన్న మృతిని తట్టుకోలేని తమ్ముడు బోరున విలపిస్తూ గుండెపోటుకు గురయ్యాడు. ఈ హృదయ విదారక ఘటన మంచిర్యాల జిల్లాలోని లక్సెట్టిపేటలో చోటు చేసుకుంది. లక్సెట్టిపేట పట్టణానికి చెందిన గాజుల భాస్కర్ గౌడ్(46), శ్రీనివాస్ గౌడ్ అన్నదమ్ములు. అయితే భాస్కర్ గౌడ్ గుండెపోటుతో మరణించాడు. అన్న మృతి చెందాడన్న వార్త శ్రీనివాస్ గౌడ్‌కు తెలిసింది.

# టిటిడి ఇవోకు ఘనంగా వీడ్కోలు

19నెలలపాటు ఇవోగా సేవలు

ఇక సిఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సేవలు



**తిరుమల, మే 9 (అక్షర వెలుగు):** టీటీడీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కేఎస్ జవహర్‌రెడ్డి ఆ బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. టీటీడీ ఈవోగా ప్రస్తుతానికి అదనపు బాధ్యతలను టీటీడీ అదనపు ఈవో ఏవీ ధర్మారెడ్డికి ప్రభుత్వం అప్పగించింది. ఇకనుంచి జవహర్‌రెడ్డి ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు.స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఎస్.సత్యనారాయణ, యువజన సర్వీసుల శాఖ కమిషనర్‌గా కె.శారదాదేవి నియమితులయ్యారు. యువజన సర్వీసుల శాఖ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న సి.నాగరాణిని రిలీవ్ చేశారు. సెర్ప్ సీఈవో ఎండీ ఇంతియాజ్‌కు మైనారిటీ సంక్షేమశాఖ కార్యదర్శి, కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా ఈవో బాధ్యతల నుంచి రిలీవ్ అయిన జవహర్‌రెడ్డి ఆదివారం శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో అదనపు ఈవో ధర్మారెడ్డికి టీటీడీ ఈవో (ఎఫ్ఏసీ) బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో జవహర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీవారి కొలువులో 19 నెలలు భక్తులకు సేవలందించానని, ఇది పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు. టీటీడీ పాలన కాస్త భిన్నమైనదని, ఆలయ వ్యవహారాలు, అర్చక వ్యవస్థ కొత్త అనుభూతినిచ్చాయని చెప్పారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి సందర్భంగా పేదవర్గాల వారికి స్వామివారి దర్శనం చేయించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. టీటీడీ ఈవో(ఎఫ్ఏసీ) ధర్మారెడ్డి టీటీడీ బోర్డు ఎక్స్ అఫీషియో సభ్యుడిగా శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. జేఈవో (ఆరోగ్యం, విద్య) సదాభార్గవి ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించి శ్రీవారి ప్రసాదాలను అందజేశారు.

# కరోనా కాలంలో బడికి దూరమైన పిల్లలను తిరిగి బడికి తీసుకురావాలి, బాలలందరికి నాణ్యమైన విద్యను అందించాలి



**నల్లగొండ, మే 9 (అక్షర వెలుగు):** తెలంగాణ రాష్ట్రం లో కరోనా తర్వాత బడులు తెరుచుకున్నా పిల్లల హాజరు శాతం మాత్రం బాగా పడిపోయిందని, రాష్ట్రంలో ఇప్పటికే 20 నుంచి 30 శాతం మంది పిల్లలు బడులకు రావడం లేదని, బడి మానేస్తున్న బాలలు బాల కార్మికులు గా పనిలోకి వెళుతుండగా అదనంగా ఆడపిల్లలు బాల్యవివాహాలకు బలి అవుతున్నారని నల్లగొండ జిల్లా విద్యా ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ పరిస్థితిని వెంటనే సరిదిద్దాలని, మరోవైపు దాదాపు రెండు సంవత్సరాలు బడులకు దూరమైన పిల్లలు తరగతి వారి విద్యా సామర్థ్యాలలో చాలా వెనుకబడి ఉన్నారని, కనీస సామర్థ్యాలపై వివిధ సంస్థలు చేసిన సామాజిక తనిఖీల్లో చాలా ఆందోళన కలిగించే విషయాలు బయటపడ్డాయన్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు తేలిక పదాలు చదవడం మరియు రాయలేకపోయారని, తేలిక లెక్కలు చేయలేకపోయారని అన్నారు. రాష్ట్రంలో 577 మండల విద్యాశాఖ అధికారులు, 21 జిల్లా విద్యాశాఖ అధికారులు ఖాళీలు ఉండటం పిల్లలకు నాణ్యమైన విద్యఅందక పోవడానికి ప్రధాన కారణం కూడా. వెంటనే ఈ ఖాళీలను భర్తీ చేయాలని, చదువులో వెనుకబడిన విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచే కార్యాచరణ తక్షణమే చేపట్టాలని, చదువు కోల్పోయిన విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు నిర్వహణ ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచాలని, ఈ ఉద్యమం డిమాండ్ చేస్తోందన్నారు. బడిలో నమోదు అయిన పిల్లల సంఖ్య తో నిమిత్తం లేకుండా ప్రతి పాఠశాలను ఒక యూనిట్ గా పరిగణించి అన్ని ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు టీచర్లను నియమించాలన్నారు. ప్రైవేటు బడుల్లో ఉన్న పేద మధ్య తరగతి పిల్లల పరిస్థితి మరీ దారుణమన్నారు. రాష్ట్రం లో మొత్తం 34 లక్షల మంది పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్నారని, ఫీజుల పేరుతో పిల్లలను, తల్లిదండ్రులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ప్రభుత్వ పర్యవేక్షణ లోపం వల్ల ప్రైవేటు యాజమాన్యాలకు జవాబుదారితనం లేని పరిస్థితి నెలకొందని, ప్రైవేట్ పాఠశాలల పై పర్యవేక్షణ పటిష్ట పరిచి ఫీజుల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలని, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం చేపట్టిన మన ఊరు -మనబడి కార్యక్రమాన్ని విడతలవారీగా కాకుండా అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని,.బడ్జెట్లో మన ఊరు- మనబడి కి ప్రత్యేక నిధులు కేటాయించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

విద్య ఉద్యమం డిమాండ్:-

- రాష్ట్ర బడ్జెట్లో విద్య కు 20 శాతం పైగా నిధులను కేటాయించాలి

ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం 5 మంది ఉపాధ్యాయులు ఉండేటట్లు మరియు 5 తరగతి గదులను ఏర్పాటు చేస్తూ నిధులతో పాటు అన్ని మౌలిక వసతులను కల్పించాలి.

- కరోనా కారణంగా బడులు మానివేసి బాలకార్మికులుగా మారిన పిల్లలందరినీ బడులకు రప్పించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి.
- కరోణ మహమ్మారి మూలంగా తరగతి వారి విద్యా సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులు అందరికీ బ్రిడ్జి కోర్సు నిర్వహించి విద్యా సామర్థ్యాన్ని పెంపొందించాలి
- రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇంగ్లీష్ విద్యాబోధనకు గాను శిక్షణ పొందిన ఇంగ్లీష్ ఉపాధ్యాయులను తక్షణమే నియమించాలి
- రాష్ట్రంలో ఉన్న పాఠశాలల పర్యవేక్షణ కొరకు ఖాళీలున్న 577 మండల విద్యాధికారులు, 62 మంది ఉప విద్యాధికారులు, 23 జిల్లా విద్యాధికారుల స్థాణాలలో రెగ్యులర్ అధికారులను వెంటనే నియమించాలి
- పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనానికి పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులను పెంచాలి
- మన ఊరు/ మనబస్తి -మనబడి కార్యక్రమంలో విడతలవారీగా కాకుండా అన్ని పాఠశాలలకు ఒకే విడతలో పూర్తి చేయడానికి తగినన్ని నిధులను కేటాయించాలి.
- తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని విద్యా ఉద్యమ కమిటీ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో కలెక్టర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమం లో విద్యా ఉద్యమకమిటి చెర్మన్ పగడాల నాగయ్య, వైస్ చైర్మన్ చంద్రకళ, ఐపా జిల్లా ఉపాధ్యక్షులు జెర్రిపోతుల యాదగిరి, దేవరకొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


# మనబడితో మారుతున్న రూపురేఖలు

### నలరగంలో పలుకార్యక్రమాల్లో పాల్గొన్న తలసాని



**హైదరాబాద్, మే 9 (అక్షర వెలుగు):** మనబడితో పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయని మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పూర్తిస్థాయి అభివృద్ధి చేసి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే లక్ష్యంతో మన బస్తి - మన బడి కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. సోమవారం ఖైరతాబాద్ లోని రాజ్ భవన్ పాఠశాలలో మన బస్తి - మన బడి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను మంత్రి తలసాని స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ డిఇవో రోహిణి ప్రధానోపాధ్యాయురాలు కరుణా శ్రీ లతో కలిసి ప్రారంభించారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని అమీర్ పేట డివిజన్ లో గల ధరంకరం రోడ్ లోని ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్సీ వాణీదేవి , కార్పొరేటర్ సరళ, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారిలతో కలిసి మంత్రి తలసాని పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. అందులో భాగంగా మన బస్తీ -మన బడి క్రింద రాష్ట్రంలో 26,065 పాఠశాలల అభివృద్ధికి 7259 కోట్ల రూపాయల కేటాయించడం జరిగిందని, మొదటి విడతలో 9123 పాఠశాలల అభివృద్ధి పనులను చేపట్టడం కోసం ప్రభుత్వం 3497 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల పరిధిలో 690 పాఠశాలలు ఉండగా, మొదటి విడతలో 239 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. మూడు విడతలలో అన్ని పాఠశాలలను ఈ కార్యక్రమం క్రింద పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో ఉన్న 15 నియోజకవర్గాల్లో నేడు పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమం క్రింద ఆయా పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులకు సరిపడా ఫర్నిచర్ ఏర్పాటు చేయుట, పాఠశాల భవనాలకు కలర్స్ వేయడం, అవసరమైన మరమ్మతులు చేపట్టడం, గ్రీన్ చాక్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం, కాంపౌండ్ వాల్స్, టాయిలెట్స్ నిర్మించడం వంటి మౌలిక సౌకర్యాలు, వసతులను కల్పించడం వంటి పనులు చేపడతారని వివరించారు. మన బడి మన బస్తి కార్యక్రమం తో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. అంతేకాకుండా ఈ విద్యా సంవత్సరం నుండి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం తరగతులను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# శివాలయంలో నాగుపాము ప్రత్యక్షం



**ఖమ్మం, మే 9 (అక్షర వెలుగు):** ఖమ్మం జిల్లా కూసుమంచిలోని కాకతీయుల కాలం నాటి శివాలయం లో ఓ నాగు పాము ప్రత్యక్ష మైంది. సోమవారం కావడంతో తెల్లవారు జామునే ఆలయ పూజారి శేషగిరి శర్మ.. శివునికి పూజలు చేసేందుకు గుడి తలుపులు తీశారు. అప్పటి వరకు శివలింగంపైన ఉన్న నాగుపాము కిందకు దిగి శివలింగం పక్కనే పడగ విప్పి ఉండటంతో అక్కడకు వచ్చిన భక్తులు అంతా శివుని మహిమే అంటూ నాగుపాముకు దండం పెట్టుకుని శివునికి పూజలు చేశారు. ఓ పావుగంట గర్భ గుడిలో ఉన్న నాగుపాము గుడిలో నుంచి బయటకు వచ్చింది.

# రాష్ట్రపతి ఎన్నికలపై ఉమ్మడి వ్యూహం ఏదీ ?



(మొదటి పేజి తరువాయి) జమ్ముకాశ్మీర్ సహా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శాసనసభలకు ఎన్నికైన సభ్యుల సంఖ్యపై రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు విలువ ఆధారపడి ఉంటుంది. 2019 ఆగస్టులో లడఖ్, జమ్ముకాశ్మీర్‌లను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించబడటానికి ముందు, జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలో 83 అసెంబ్లీ స్థానాలు ఉండేవి. జమ్ము కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం, జమ్ము కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతం శాసనసభను కలిగి ఉంటుంది. లడఖ్ నేరుగా కేంద్రం పాలనలో ఉంటుంది. అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన పూర్తయిన తర్వాత శాసనసభకు ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. గత వారం, జమ్ము కాశ్మీర్ కోసం డీలిమిటేషన్ కమిషన్ తన తుది ఉత్తర్వును నోటిఫై చేసింది, దీనిలో కొత్తగా రూపొందించబడిన కేంద్రపాలిత ప్రాంతం కోసం 90 మంది సభ్యుల సభను సిఫార్సు చేసింది. 1997 అధ్యక్ష ఎన్నికల నుంచి పార్లమెంటు సభ్యుని ఓటు విలువ 708గా కొనసాగుతోంది. 1952లో మొదటి అధ్యక్ష ఎన్నికలలో ఒక పార్లమెంటు సభ్యుని ఓటు విలువ 494. ఇది 1957 అధ్యక్ష ఎన్నికల్లో స్వల్పంగా 496కి పెరిగింది, ఆ తర్వాత 493 (1962), 576 (1967, 1969). మే 3, 1969న రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ మరణించడంతో 1969లో రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. 1974 రాష్ట్రపతి ఎన్నికల్లో ఎంపీ ఓటు విలువ 723. 1977 నుంచి 1992 వరకూ రాష్ట్రపతి ఎన్నికలకు 702గా నిర్ణయించారు.

# అమిత్ షా సమక్షంలో బిజెపిలోకి కొండా ?

(మొదటి పేజి తరువాయి) విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. తాను కాంగ్రెస్ నేతలెవరినీ కలవలేదని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం రాజకీయంలో తటస్థంగా ఉన్నానన్నారు. బీజేపీ నుంచి తనకుఆహ్వానం ఉందని వెల్లడించారు. కాంగ్రెస్ఎంపీకోమటిరెడ్డి, తాను ఒకే ఆలోచనతో ఉన్నామన్నారు. త్వరలో రాష్ట్రరాజకీయాల్లో చాలా మార్పులు వస్తాయన్నారు. టీఆర్ఎస్ నుంచి చాలా మంది బయటకు వస్తారని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.

# 14న బండి ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు

(మొదటి పేజీ తరువాయి) ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గానికి 5 వేల చొప్పున జన సమీకరణ చేసే విధంగా అడుగులు వేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా, మండల, రాష్ట్ర నేతలతో బండి సంజయ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి కనీవినీ ఎరగని రీతిలో ముగింపు సభను సక్సెస చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే కరెంట్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ర్యాలీలు, నిరసనలు చేప్టటాలని ఆదేశించారు. దళిత బిడ్డ నాగరాజు హత్యోదంతంపైనా ఊరూవాడ నిరసన తెలపాలని బండి సంజయ్ సూచించారు. అన్నింటికి మించి హన్మకొండలో రాహుల్ సభను మించి తుక్కుగూడలో బిజెపి సభ ఉండాలని భావిస్తున్నారు. ఈ మేరకు భారీగా జనసమీకరణ కోసం కసరత్తు మొదయ్యింది. ఇటీవల బిజెపి అధ్యక్షుడు నడ్డ కూడా వచ్చి అమిత్ షా సభకు భారీగగా జన సమీకరణ చేయాలని సూచించారు. కాంగ్రెస్‌తో సహా దేశంలోని అన్ని పార్టీలు సహా కుటుంబ పార్టీలేనని భాజపా భావిస్తోంది. తమది మాత్రమే ప్రజల పార్టీగా ఆ ఆపర్టీనేతలు ఎప్పుడూ వల్లిస్తుంటారు.కేసీఆర్ అవినీతిపై నాయకులు ప్రశ్నించాలని జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా ఇటీవలే తన పర్యటనలో విమర్శించారు. బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తెలంగాణలో భాజపాకి మంచి అవకాశాలు ఉన్నాయని నడ్డా తెలిపారు. కేసీఆర్ సర్కార్ అవినీతిపై నాయకులంతా నిలదీయాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వెల్లడించారు. బూత్ స్థాయి నుంచి పార్టీ విస్తరణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జేపీ నడ్డా సూచించారు. దళిత బస్తీలకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవాలని వివరించారు. యువమోర్చా, యువజన సంఘాలు, స్పోర్ట్స్ పర్సన్స్‌తో మాట్లాడాలని తెలిపారు. మహిళా మోర్చా స్వయం సహాయక బృందాలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని జేపీ నడ్డా దిశానిర్దేశం చేశారు. కేసీఆర్ సర్కార్ అవినీతి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై మాట్లాడాలంటూ చేసిన హిబోధలు ఏ మేరకు ససక్సెస్ అవుతాయో చూడాలి. భాజపాకు దేశంలో ఏ పార్టీ సాటికాదని.. దేశంలోని కాంగ్రెస్‌తో సహా అన్ని పార్టీలూ కుటుంబ పార్టీలేనని జేపీ నడ్డా విమర్శించారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు బీజేపీకి మంచి అవకాశం ఉందని, ఇందుకోసం గొప్ప గొప్ప కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన కార్యక్రమాలను అందరూ కలిసికట్టుగా అమలు చేయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై చర్చ పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులను రాష్ట్ర ప్రభుత్వం మళ్లీస్తోందని, దీనిపై ప్రజలకు వివరించాలన్నారు. పార్టీలోకి వచ్చే నాయకులను, కార్యకర్తలను ఆహ్వానించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతిపై ప్రజల్లో చర్చ జరిగేలా చూడాలని పార్టీ నాయకులకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 14వ తేదీన మహేశ్వరంలో బండి సంజయ్ రెండో విడత పాదయాత్ర ముగింపు సభకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరుకానుండటంతో భారీగా జన సమీకరణ చేయాలని, పార్టీ పటిష్టత కోసం అందరూ కష్టపడాలని నేతలకు జేపీ నడ్డా సూచించారు. మొత్తంగా ఈ సభ బలప్రదర్శనకు వేదికకానుంది.

# తదుపరి రాష్ట్రపతి అభ్యర్థి ఎవరో

(మొదటి పేజీ తరువాయి) రాజకీయ వర్గాలు అంటున్నాయి. ఈ సారి ప్రతిపక్షాల శిబిరం నుంచి అభ్యర్థిని ఎంపిక చేస్తే కాంగ్రెస్ మద్దతు ఇవ్వక తప్పదని పరిశీలకులు భావిస్తున్నారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, డీఎంకే అధినేత స్టాలిన్, టీఆర్ ఎస్ అధినేత కేసీఆర్, శివసేన అధినేత ఉద్ధావ్ ఠాక్రే, ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ ఈ విషయంపై కలిసి చర్చించవచ్చునని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. రాష్ట్రపతి అభ్యర్థిగా శరద్ పవార్, దేవెగౌడ పేర్లు పరిగణనలోకి తీసుకోవచ్చని అంటున్నారు. గతంలో బీహార్సీఎం అభ్యర్థిత్వంకూడా చర్చకు వచ్చింది. అలాగే కొందరు గులంనబీ ఆజాద్ పేరును కూడా ప్రస్తావిస్తున్నారు. కొందరు కెసిఆర్పేరును కూడా ప్రతిపాదించినట్లు సమాచారం. కెసిఆర్‌ను ఉపరాష్ట్రపతినిచేసే విషయంలో అవసరమైతే బిజెపి కూడా ప్రతిపాదనచేసే అవకాశాలులేకపోలేదని అంటున్నారు. రాష్ట్రపతిగా బిజెపి అభ్యర్థిని,ఉపరాష్ట్రపతిగా కెసిఆర్పేరును ప్రతిపాదించేందుకు బిజెపి వెనకాడకపోవచ్చని కూడా అంటున్నారు. మొత్తంగా ఇప్పుడు రాష్ట్రపతి ఎంపిక వ్యవహారం తెరమీదికి వచ్చింది. రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించిన పక్రియ ఇంకా ప్రారంభం కాకముందే.. బీజేపీ కేంద్ర నాయకత్వం తమ పార్టీ నేతలతోను, మిత్రపక్షాలతోనూ చర్చలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో పాటు కొందరు సంఘ్ నేతలతో ఇప్పటికే తన నివాసంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారని సమాచారం. యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ అభిప్రాయాన్ని కూడా తీసుకున్నారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సంఘ్ నేతలు కూడా తమ అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తోంది, కాగా, రాష్ట్రపతి అభ్యర్థి విషయమై ఇప్పటికే ఎన్డీఏ కూటమిలోని సీఎంలు, ఎన్డీఏతర పార్టీల ముఖ్యమంత్రులతోనూ చర్చించేందుకు బీజేపీ కొందరు కేంద్రమంత్రులను సిద్ధం చేసినట్లు తెలిసింది. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మూడు రోజుల కిందట బిహార్ సీఎం, జనతాదళ్(యు) నేత నితీశ్ కుమార్‌తో చర్చలు జరిపారని అంటున్నారు. త్వరలో ఏపీలోని అధికార పార్టీ వైసీపీ, ఒడిసా అధికార పార్టీ బిజూ జనతాదళ్ పార్టీల అధినేతలతోనూ చర్చలు జరిపేందుకు కేంద్ర మంత్రులు రానున్నట్టు తెలిసింది. ఈ నెలంతా చర్చలు కొనసాగుతాయని, జూన్ లో ఎన్డీఏ-మిత్రపక్షాల అభ్యర్థి పేరును ప్రకటిస్తారని బీజేపీ వర్గాలు తెలిపాయి. 2017లో రాష్ట్రపతి అభ్యర్థిగా రామ్‌నాథ్ కోవింద్ పేరును జూన్ 17న ప్రకటించారు. సరిగ్గా నెల రోజుల తర్వాత జూలై 17న ఎన్నికలు జరిగాయి. అదేనెల 20న ఫలితాలను ప్రకటించారు. ఇప్పుడు కూడా దాదాపు ఇవే తేదీల్లో రాష్ట్రపతి ఎన్నికల పక్రియ జరుగుతుందని అధికార వర్గాలు అంటున్నాయి. కాగా, ఎన్డీఏతర పార్టీల విషయంలో వైసీపీ మద్దతుపై తమకు ఎలాంటి అనుమానాలూ లేవని బీజేపీ సీనియర్ నేత ఒకరు చెప్పారు. అనేక కీలక బిల్లులను పార్లమెంట్‌లో వైసీపీ సమర్థించిందని తెలిపారు. నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతదళ్ కూడా ఎన్డీఏ అభ్యర్థిని సమర్థించే అవకాశాలున్నాయని, అయితే ఆపార్టీ విషయంలో పూర్తిగా నమ్మకం పెట్టుకోలేమని చెప్పారు. అలాగే తగిన విధంగా వ్యవహరిస్తే కెసిఆర్ కూడా మద్దతుఇవ్వవచ్చని అంటున్నారు. 2017లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రామ్‌నాథ్ కోవింద్‌కు 65.65 శాతం ఓట్లు లభించాయి. అప్పట్లో బీజేపీ 21 రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. అయితే, ఇప్పుడు 17 రాష్ట్రాల్లోనే అధికారంలో ఉండడం, పెద్ద రాష్ట్రం యూపీలో సీట్ల సంఖ్య తగ్గిపోవడం, శివసేన, అకాలీదళ్ వంటి పార్టీలు ఎన్డీఏలో లేకపోవడం, టీఆర్ఎస్ వ్యతిరేకంగా మారడం వంటి కారణాల నేపథ్యంలో ఎన్డీఏ అభ్యర్థి ఓట్ల శాతం తగ్గిపోతుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల జరిగిన 5 రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ మంచి పనితీరు కనబరిచిన నేపథ్యంలో రాష్ట్రపతి ఎన్నికల విషయంలో ఆ పార్టీ పెద్దగా ఆందోళన చెందనవసరం లేదని రాజకీయ వర్గాలు అంటున్నాయి. అయితే, ప్రత్యర్థులు పెరిగిపోయిన రీత్యా ఆచితూచి అడుగు వేయాల్సి ఉంటుందని సూచిస్తున్నాయి. ఒక వేళ ఎన్డీఏతర పార్టీలన్నీ కలిసికట్టుగా ఒకే ఒక అభ్యర్థిని ప్రకటిస్తే మాత్రం బీజేపీకి చిక్కులు తప్పకపోవచ్చని అంటున్నారు. ఈ నేపథ్యంలో మోదీ, అమిత్ షాలు రంగంలోకి దిగితే.. ఎన్డీఏతర పార్టీలను కూడా చీల్చే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. ఇటీవలి కాలంలో వెంకయ్య దేశవ్యాప్తంగా పర్యటిస్తుండడం గమనార్హం. గతంలో ఎస్సీ అభ్యర్థిని ఎంపిక చేసినందున ఈసారి ఎస్టీలకు అవకాశం ఇచ్చే ఆలోచనలో బీజేపీ పెద్దలు ఉన్నారని తెలుస్తోంది. ఎస్టీ మహిళకు అవకాశం లభించే విషయంపై పార్టీలో అంతర్గత చర్చ జరుగుతోందని సమాచారం. ఈ నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్ గవర్నర్ అనసూయా ఉయికే, జార్ఖండ్ మాజీ గవర్నర్ ద్రౌపదీ ముర్ము పేర్లు ప్రస్తావనకు వస్తున్నాయి. ఈ క్రమంలో కెసిఆర్ ఎలాంటి నిర్ణయం తీసు కుంటారో అన్నది ఆందోళనకరంగా ఉంది. మరోవైపు ఢిల్లీ పాలిత ఆమ్ ఆద్మీ పార్టీ కూడా గతంలో ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. ఈసారి ఈ పార్టీ వైఖరిపైనా బీజేపీ నేతలు మల్లగుల్లాలు పడుతున్నారు. ఎస్సీ నేత అయిన కర్ణాటక గవర్నర్ తావర్ చంద్ గెహ్లోత్ పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. కేంద్రమంత్రులు రాజ్ నాథ్ సింగ్, అర్జున్ ముండా పేర్లు కూడా ఉపరాష్ట్రపతి విషయంలో పరిగణనలోకి తీసుకుంటున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అభ్యర్థి ఎవర్నది అన్నిపార్టీలకు ఆమోదయోగ్యం కావాల్సి ఉంది. అలాగే అందరిమధ్ఆయ ఏకాభ్రియం రావాలి.

# కామారెడ్డి ఘటనలో పోస్ట్ మార్టమ్‌పూర్తి

(మొదటి పేజీ తరువాయి) ఆదివారం సాయంత్రం కామారెడ్డి జిల్లా అసన్‌పల్లి గేట్‌సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో మృతి చెందిన వారికి పోస్టుమార్టం పూర్తయింది. బాన్సువాడ ఏరియా ఆస్పత్రి ఆవరణలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం పోలీసులు.. వారి వారి బంధువులకు మృతదేహాలను అప్పగించారు. దుర్ఘటనతో ఆస్పత్రి వద్ద బంధువుల రోదనలు మిన్నంటాయి. పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు మృతదేహాలను అప్పగించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఎస్పీ శ్రీనివాస రెడ్డి.. ప్రయాణాలు చేసేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రైవేటు వాహనాల కంటే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణాలు శ్రేయస్కరమైనవని పేర్కొన్నారు. ఆదివారం పిట్లం మండలం చిల్లర్గి నుంచి టాటా ఏస్‌లో 25 మంది ఎల్లారెడ్డి వెళ్లారు. అక్కడ సమీప బంధువు దశదిన కర్మ అనంతరం అంగడిదింపుడుకు వెళ్లి.... తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. అనంతరం తిరుగు ప్రయాణంలో డ్రైవర్ వాహనం వేగంగా నడపటంతో... ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఆటోను ఢీకొన్న తర్వాత లారీ పక్కన ఉన్న రేకుల షెడ్డులోకి దూసుకెళ్లింది. ఘటనాస్థలంలో డ్రైవర్ సాయిలు, లచ్చవ్వ అక్కడిక్కడే చనిపోయారు. క్షతగాత్రులను ఎల్లారెడ్డి, బాన్సువాడ, నిజామాబాద్ ఆస్పత్రులకు తరలించారు. చికిత్స పొందుతూ అంజవ్వ, వీరమణి, సాయవ్వ, వీరవ్వ, గంగామణి మరణించారు. బాన్సువాడ ఆస్పత్రి నుంచి నిజామాబాద్‌కు తరలిస్తుండగా ఎల్లయ్య, పోచయ్య మార్గమధ్యలో ప్రాణాలు విడిచారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అతివేగం, డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. వాహనాన్ని తప్పించేందుకు లారీ డ్రైవర్ రోడ్డు కిందకు తప్పించినా లాభం లేకపోయింది. ప్రమాదసమయంలో డ్రైవర్ మద్యంమత్తులో ఉన్నట్లు.... గాయపడినవారు చెబుతున్నారు. డ్రైవింగ్ చేయొద్దని చెప్పినా వినకుండా....మత్తులో డ్రైవింగ్ చేశారని పేర్కొంటున్నారు. కామారెడ్డి జిల్లా ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. మృతుల కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ప్రధాని.. బాధిత కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50 వేలు పరిహారం ప్రకటించారు. దుర్ఘటనపై రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్రెడ్డి దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సాయం ప్రకటించారు. ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం, క్షతగాత్రులకు రూ.50 వేలు ప్రకటించారు. శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడి బాన్సువాడ ఏరియా దవాఖానలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను స్పీకర్ పోచారం ఆదేశించారు. హసన్‌పల్లి ప్రమాద ఘటన విషాదకరమని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది మృత్యువాత పడటం అత్యంత బాధాకరమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మృతిచెందినవారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని కవిత హామీఇచ్చారు.

## నిస్వార్థ యోధుడు..గోపాలకృష్ణ గోఖలే !

(మొదటి పేజీ తరువాయి) మర్చిపోరు. జాతిపితగా నేటికీ అందరి మన్ననలు పొందుతున్న మహాత్మ గాంధీజీ గోఖలేని తన గురువుగా అభివర్ణించారంటే గోఖలే వ్యక్తిత్వం ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు.. మే9 మహానుభావుడి జన్మదినం సందర్భంగా ఆయన గురించి చరిత్ర చెప్పిన కొన్ని నిజాలు తెలుసుకుందాం..1866 మే 9వ తేదీన ఓ సాధారణ బ్రాహ్మణుల కుటుంబంలో జన్మించారు గోఖలే. ఆయన స్వగ్రామం మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా గుహాగర్ తాలూకా కొట్లాక్ గ్రామం. ఆస్థిపాస్తులు పెద్దగా లేకపోయినా అప్పట్లోనే గోఖలేకి ఆంగ్ల విద్యని చెప్పించారు ఆయన తల్లితండ్రులు. దేశంలో మొట్టమొదట ఆంగ్ల విద్యని అభ్యసించిన భారతీయుల్లో గోఖలే ఒకరు. 1904లో నౌరోజీ పిలుపునిచ్చిన స్వపరిపాలనకు మద్దతుగా గోఖలే తన గొంతు కలిపాడు. వాడవాడలా తిరుగుతూ తన ఉపన్యాసాలతో ప్రజలను చైతన్య వంతులుగా చేశాడు. నౌరోజీ విదేశాలకు వెళ్ళి అక్కడి ప్రభుత్వాలకు భారతదేశ గోడు వినిపించేలా చేసేవాడు. దేశంలో గోఖలే, విదేశాల్లో నౌరోజీ ఎంతో కృషి చేసి, సభలు జరిగిన ప్రతులను ప్రభుత్వానికి అందేలా చేసేవారు.వీరి ఇరువురి వాణి విద్యావంతుల్ని ప్రభావితం చేసింది కానీ, చదువులేని వారికి చేరేది కాదు. బ్రిటీష్ ప్రభుత్వ కమిషన్‌లో మాట్లాడే అర్హత సంపాదించుకున్నాడు. ఒక గొప్ప సామాజిక, సాంఘిక, రాజకీయవేత్తగా ఆయన పోరాడి, చివరికి ఆయన జీవితం రాజకీయ చదరంగంలోనే ముగిసింది. 1915వ సంవత్సరంలో ఫిబ్రవరి 19న గోఖలే తన తుదిశ్వాస విడిచారు. దేశం కోసం ధైర్యంగా, నిజాయితీగా ముందడుగు వేసిన మహానుభావుడిని స్మరించుకోవడం భారతీయులుగా మన కనీస ధర్మం.

# ఉద్యోగ సాధనే లక్ష్యం కావాలి



(మొదటి పేజీ తరువాయి) టీఆర్ఎస్ పార్టీ జెండాను మంత్రి శ్రీనివాస్ గౌడ్ , కేటీఆర్‌తో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఎక్స్పో ప్లాజాలో శాంతా నారాయణ గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ సెంటర్‌లో ఉద్యోగార్థులకు కేటీఆర్ పోటీ పరీక్షల పుస్తకాలను అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ పట్టణం పూర్తి స్థాయిలో వేగంగా అభివృద్ధి చెందుతోందని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి మేరకు మహబూబ్ నగర్ పట్టణానికి అవసరమైన నిధులు మున్సిపల్ శాఖ ద్వారా మంజూరు చేస్తామని ఆయన వెల్లడించారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన మేర తమ సహకారం ఉంటుందని కేటీఆర్ తెలిపారు.



రాష్ట్రంలో నిరుద్యోగుల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ సుమారు 90 వేల ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియ చేపట్టారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు ఇంతియాజ్, వాల్యా నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో ఓటుకు నోట యవ్వారం




బిజెపిలో సీటుకు ఓటు వ్యవహారం

ఇరు పార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి హరీష్

జెపి నడ్డాకాదు..అవినీతికి అడ్డా అని విమర్శలు

**జయశంకర్ భూపాలపల్లి,మే 9 (అక్షర వెలుగు):** కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కుర్చీ కోసం కొట్లాడుకుంటున్నాయని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఒక పార్టీలో ఓటుకు నోటు పంచాయితీ ఉంటే.. ఇంకో పార్టీలో సీఎం సీటుకు నోటు పంచాయితీ ఉందని విమర్శించారు. కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి రూ. 2,500 కోట్లు ఇస్తే వస్తదట.. ఇది మనం అనడం లేదు. కర్ణాటక బీజేపీ ఎంపీనే చెప్తున్నాడని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇక కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎవరో మీకు తెలుసు, ఓటుకు నోటు కేసులో ముద్దాయి. ఇలాంటి పార్టీలతో తెలంగాణ అభివృద్ధి జరుగుతుందా? అని మంత్రి ప్రశ్నించారు. టీఆర్ఎస్ పార్టీకి మీరే హై కమాండ్. మీరు ఏది కోరుకుంటే అది చేసే పార్టీ. టీఆర్ఎస్ లేకపోతే, సీఎం గా కేసీఆర్ లేకపోతే భూపాలపల్లి జిల్లా అయ్యేదా.. భూపాలపల్లికి మెడికల్ కాలేజీ వచ్చేదా..? అని హరీశ్‌రావు అడిగారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రూ. 102 కోట్లతో చేపట్టిన పలు పనులకు మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. రూ. 55 కోట్ల వ్యయంతో 200 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేశామని తెలిపారు. రూ. 6 కోట్లతో రేడియోలజీ, పాథాలజీ ల్యాబ్స్‌ను అందుబాటులోకి తెచ్చుకోనున్నామని చెప్పారు. ఈ రెండు ల్యాబ్‌ల్లో ఉచితంగా 56 పరీక్షలను నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడిన జేపీ నడ్డాపై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడు తున్నారని ధ్వజమెత్తారు. కర్ణాటక(ఐజీసనిజీబిజీజీ)లో బీజేపీ సీఎం సీటుకు రు. 2500 కోట్లు ఇవ్వాలట. ఆ పార్టీ ఎమ్మెల్యేనే మొన్న ఈ విషయం చెప్పారు. అలాంటి పార్టీలు అవి. ఒక పార్టీ ఓటుకు నోటు, మరొక పార్టీ సీటుకు నోటని ఎద్దేవా చేశారు. మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యూనివర్సిటీ, బస్ డిపో, ఆర్‌టిఏ కార్యాలయం ఏర్పాటు చేయాలి




**ములుగు, మే 9 (అక్షర వెలుగు):** ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు ముంజాల బిక్షపతి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ మరియు బస్సు డిపో ఆర్ టి ఏ కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం అదనపు కలెక్టర్ వై.వి గణేష్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు ముంజల భిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు చింత కృష్ణ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు నెమలి నరసయ్య మాదిగ జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కొలిపాక ప్రశాంత్ హాజరై మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ వెంటనే ఏర్పాటు చేయాలని జాకారం వై టి సి భవనంలో తరగతులు వెంటనే ప్రారంభించాలని గిరిజన యూనివర్సిటీ పనులు వెంటనే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో గిరిజన యూనివర్సిటీ ములుగు జిల్లా కేంద్రానికి కేటాయించారని చింత కృష్ణ గుర్తు చేశారు ఆంధ్రప్రదేశ్లోని విజయనగరం జిల్లాలో తరగతులు ప్రారంభమయ్యాయి అని మొదటి సెమిస్టర్ పరీక్షలు కూడా పూర్తయ్యాయని వారు అన్నారు గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు లో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు చింత కృష్ణ డిమాండ్ చేశారు గిరిజన యూనివర్సిటీ ఏర్పాటులో నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాలు ఉద్ధృతం చేస్తామని చింత కృష్ణ అన్నారు పసర సెంటర్లో 17వ తేదీన పెద్ద ఎత్తున జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో దిగ్బంధం నిర్వహిస్తామని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు చింత కృష్ణ అన్నారు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నెమలి నరసయ్య మాదిగ మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలో బస్సు డిపో ఎందుకు ఏర్పాటు చేయడం లేదని నరసయ్య డిమాండ్ చేశారు జిల్లా కేంద్రమైన కూడా బస్సు డిపో ఏర్పాటు చేయకపోవడం చాలా బాధకరమని ఆయన అన్నారు పక్క ప్రాంతాలైన పరకాల భూపాలపల్లి నర్సంపేట ప్రాంతాలలో బస్సు డిపో లు ఉన్నాయి కానీ ములుగు జిల్లా కేంద్రంలో బస్సు డిపో లేదు హనుమకొండ నుండి మణుగూరు వరకు ఒక బస్సు డిపో కూడా లేదు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 30 కిలోమీటర్ల కు ఒక బస్సు డిపో ఉండాలి కానీ నూట యాభై రెండు వందల కిలోమీటర్ల దూరం ఉన్నాకూడా ఎక్కడ బస్ డిపో ఏర్పాటు చేయలేదు రాత్రి తొమ్మిది దాటితే హనుమకొండ నుండి ములుగు బస్సు లేదు అందుకే ములుగు జిల్లా కేంద్రంలో బస్సు డిపో ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు జిల్లా కేంద్రమైన కూడా ఆర్ టి ఏ కార్యాలయం ఇంతవరకు ఏర్పాటు చేయలేదు సుదూర ప్రాంతాల నుండి భూపాలపల్లి కి వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేశారు వెంటనే ములుగు జిల్లా కేంద్రంలో ఆర్ టి ఏ కార్యాలయం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో దద్దరిల్లిన నినాదాలు మార్మోగిన నినాదాలు మార్మోగిన గిరిజన యూనివర్సిటీ బస్ డిపో ఆర్టీసీ నినాదాలు అందుకే ఇప్పటికైనా ఉద్యమాలు ఉధృతం కాకముందే ప్రజా ప్రతినిధులను అడ్డుకోక ముందుకి గిరిజన యూనివర్సిటీ బస్సు డిపో ఆర్ టి ఏ కార్యాలయం వెంటనే ఏర్పాటు చేయాలని ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేశారు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉద్యమంలో కలిసి రావాలని కోరుతున్నాం లేనిచో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని డిమాండ్ చేస్తున్నాం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాసంఘాల కుల సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మహాజన సోషలిస్టు పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి జన్ను రవి ములుగు ప్రజా సంఘాల జేఏసీ నాయకులు నూనె శ్రీనివాస్ ముని ఖాన్ సిపిఐ జిల్లా నాయకులు చిక్కుల వెంకటేశ్వర్లు గుట్టమీద ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండె మీద వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఓరుగంటి అనిల్ మౌనిక ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాదునూరి రమేష్ సిపిఐ(ఎంఎల్) రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కొత్తపెల్లి యాకూబ్ ఆదివాసి విద్యార్థులు జిల్లా కార్యదర్శి వెంకటేష్ ప్రసాద్ ముద్ర కోలా తిరుపతి చెన్నూరి లక్ష్మయ్య వాణి తదితరులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

# జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రుల శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి) అందుబాటులోకి తెచ్చుకోనున్నామని చెప్పారు. ఈ రెండు ల్యాబ్‌ల్లో ఉచితంగా 56 పరీక్షలను నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు అవసరమైన సిబ్బందిని మంజూరు చేయిస్తానని హరీశ్‌రావు హామీ ఇచ్చారు. కానీ సిజేరియన్లు తగ్గించాలని అన్నారు. జడ్పీ ఛైర్మన్ సర్కార్ ఆస్పత్రిలోనే ప్రసవం అయ్యారు. కొత్తగూడెం కలెక్టర్ భార్య మాధవి ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీ అయ్యారు. ఎస్పీ సునీల్ దత్ భార్య కూడా ప్రభుత్వ ఆస్పత్రిలోనే డెలివరీ అయ్యారని మంత్రి గుర్తు చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెరిగిందని హరీశ్‌రావు తెలిపారు. గతంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 30 శాతం మాత్రమే డెలివరీలు జరిగేవి. తెలంగాణ వచ్చాక ఆ సంఖ్య 56 శాతానికి పెరిగిందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రుల్లో 70 శాతం డెలివరీలు జరగాలన్నారు. అది కూడా నార్మల్ డెలివరీలే చేయాలని మంత్రి సూచించారు. సాధారణ ప్రసవాలు అయ్యేందుకు గర్భిణిలు ప్రతి రోజు తగిన వ్యాయామం చేయాలని హరీశ్‌రావు సూచించారు. ఎక్సైజ్ చేయకపోవడంతో శక్తి కూడా లేకుండా పోతుందన్నారు. ఆశా, ఏఎన్ఎంల ఐ ప్యాడ్‌లు, ఫోన్లకు వ్యాయామానికి సంబంధించిన వీడియోలు పంపుతామన్నారు. ఈ వీడియోల్లో పొందుపరిచిన వ్యాయామాలకు అనుగుణంగా గర్భిణిలు చేయాలని హరీశ్‌రావు సూచించారు. జిల్లా కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తో కలిసి సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన , ప్రారంభోత్సవాలు. చేశారు. జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ లో గల సింగరేణి క్వార్టర్స్ సమీపంలో నూతన జిల్లా ఆసుపత్రి భవనం నిర్మాణానికి,50 పడకల ఆయుష్ వైద్యశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే మంజు నగర్ లో ఏరియా ఆసుపత్రి ముందు నూతన డయాగ్నస్టిక్ హబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

# ఏటూరు నాగారంను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి




**ములుగు, మే 9 (అక్షర వెలుగు):** ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ క్రమంలో ఏటూరునాగారాం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య గారికి వైయస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రం అందించారు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలలో మూడు మండలాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు మల్లంపల్లి లక్ష్మీదేవిపేట రాజుపేట మండలాలు చేస్తే ఆయా ప్రాంత ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో పెగడపల్లి సర్పంచ్ బద్దుల లక్ష్మి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు అన్న తిరుపతి రైతు విభాగం అధ్యక్షుడు దుగ్యాల ప్రవీణ్ ములుగు మండల అధ్యక్షుడు కొండబోయిన దిలీప్ మహమ్మద్ ఖాదర్ ప్రచార కార్యదర్శి ఏస్కిక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి సాయం అందించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



**ములుగు, మే 9 (అక్షర వెలుగు):** ములుగు జిల్లా కేంద్రంలోని బాధిత కుటుంబానికి సాయం అందించిన సర్వర్ చారిటబుల్ ట్రస్టు, పౌండేషన్ వ్యవస్థాపకులు ములుగు భుపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహృదయాన్ని చాటుకున్నారు ములుగు జిల్లా కేంద్రానికి చెందిన గనిపాక రాజు ఇటీవలే అనారోగ్యంతో మరణించాడు విషయం తెలుసుకున్న తస్లీమా సోమవారం వెళ్ళి వారి కుటుంబ సభ్యులను ఓద్దార్చి పరామర్శించారు కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమని ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని తస్లీమా అన్నారు సర్వర్ చారిటబుల్ ట్రస్టు, పౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించి సహృదయాన్ని చాటుకున్నారు సర్వర్ చారిటబుల్ ట్రస్టు, పౌండేషన్ సభ్యులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# కొనసాగుతున్న ఉపరితల ద్రోణి

## హైదరాబాద్‌లో పెరిగిన ఎండల తీవ్రత

**హైదరాబాద్, మే 9 (అక్షర వెలుగు):** ఉపరితల ద్రోణి, ఆవర్తనం ప్రభావంతో రానున్న 3 రోజుల్లో నగరంలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఆదివారం నగరంలో గరిష్టంగా 39.2 డిగ్రీలు, కనిష్టంగా 29.4 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న 24 గంటల్లో ఉష్ణోగ్రతల్లో స్వల్ప హెచ్చుతగ్గులుంటాయని ప్రకటించింది. తెలంగాణలో వచ్చే మూడ్రోజులపాటు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉపరితల ద్రోణి ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. విదర్భ నుంచి కర్ణాటక వరకూ ఉపరితల ద్రోణి ఆవరించి ఉంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోంది. తూర్పు బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉంది. ఇదిలావుంటే హైదరాబాద్ నగరంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరిగింది. ఉక్కపోతతో భాగ్యనగర వాసులు అల్లాడుతున్నారు. గరిష్టంగా 41.2 డిగ్రీల ఉష్ణోగ్రత.. కనిష్టంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. ఎండల తీవ్రతతో ఇళ్ల నుంచి బయటకు రావటానికి సిటీ ప్రజలు జంకుతున్నారు. భానుడి భగభగలతో నగరంలోని రోడ్లు బోసిపోతున్నాయి.





# చలన చిత్రం

## 27న నవ్వులు పండించనున్న ఎఫ్-3




విక్టరీ వెంకటేశ్, మెగాప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోలుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతోన్న ఫన్ రైడ్ మూవీ 'ఎఫ్ 3'. సూపర్ హిట్ 'ఎఫ్ 2' చిత్రానికిది సీక్వెల్ అన్న సంగతి తెలిసిందే. 'సమ్మర్ సోగ్గాళ్ళు' ట్యాగ్ లైన్‌తో రూపొందుతోన్న ఈ సినిమా ఈ నెల 27న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్స్ లో సందడి చేయబోతోంది. తమన్నా, మెహ్రీన్ కథానాయికలుగా రెండో భాగంలోనూ కంటిన్యూ అవుతుండగా.. మురళీ శర్మ, గోపరాజు రమణ, సునీల్ పాత్రలు రెండో భాగంలో అదనంగా చేరాయి. ఇంతకు ముందు విడుదలైన ఈ సినిమా టీజర్, సింగిల్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. మొదటి భాగాన్ని మించిన వినోదం రెండో భాగంలో ఉండబోతోందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ప్రస్తుతం ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. వెంకీ రేచీకటి, వరుణ్ నత్తి 'ఎఫ్ 3' (ఈ3) చిత్రానికి ప్రధాన హైలైట్స్. వీరిద్దరి బలహీనతలే సినిమానికి మంచి బలం కానుందని వేరే చెప్పాలా? ఈ సినిమా కథంతా డబ్బు చుట్టూనే తిరుగుతుంది. ఉన్నోడికి ఫన్.. లేనోడికి ఫ్రస్ట్రేషన్ అని మురళీ శర్మ పాత్రతో డైలాగ్ చెప్పించడం ఆకట్టుకుంది. అనిల్ రావిపూడి మేకింగ్, టేకింగ్, అండ్ రైటింగ్ తో ఈ సినిమాకి డబుల్ వినోదాన్ని అందించబోతున్నాడు. అత్తగారుగా అన్నపూర్ణమ్మ, ప్రగతి పాత్రలు రెండో భాగంలోనూ కంటిన్యూ అవుతున్నాయి. ఆ ఇద్దరి నవ్వుల సందడి ఈ సినిమాలో కాస్తంత ఎక్కువ మోతాదులోనే ఉండబోతోంది. ఇంకా రాజేంద్రప్రసాద్ పోలీస్ పాత్రలో నవ్వించబోతున్నారు. సునీల్ కూడా తనదైన స్టైల్లో కామెడీ పండించబోతున్నాడు. వెంకటేశ్ , వరుణ్ తేజ్ తమ హిలేరియస్ కామెడీతో ట్రైలర్ నిండా సందడి చేశారు. కామెడీ టైమింగ్ లో తిరుగులేని వెంకీ, తెలంగాణ యాసలో అదరగొట్టబోతున్న వరుణ్ తేజ్ ఈ సినిమాతో ఈ సమ్మర్ మొత్తాన్ని కేప్చర్ చేస్తారని అనిపిస్తోంది. కామెడీ ఎంటర్‌టైనర్స్‌కు ఒక సీజన్ అంటూ ఉండదు కాబట్టి.. ఈ సినిమా ఏమాత్రం బాగున్నా.. ఎండల్ని సైతం లెక్కచేయకుండా.. థియేటర్స్ కు జనం క్యూ కడతారని చెప్పుకోవచ్చు. ప్రేక్షకులకు ఏ తరహా కామెడీ కావాలో బాగా తెలిసిన అనిల్ రావిపూడి కెరీర్ లో ఈ సినిమా కూడా బి÷-గగెస్ట్ బ్లాక్ బస్టర్ అవుతుందేమో చూడాలి.

## సర్కారువారి పాటపై భారీ అంచనాలు సూపర్ స్టార్ మహేశ్ బాబు,




పరశురామ్ కాంబినేషన్‌లో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'సర్కారువారి పాట' . మైత్రీ మూవీ మేకర్స్, జీయమ్బీ ఎంటర్‌టైన్‌మెంట్స్, 14 రీల్స్ ప్లస్ బ్యానర్స్‌పై సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. కీర్తిసురేశ్ కథానాయికగా నటించగా.. నదియా, వెన్నెల కిషోర్ తదితరులు ఇతర ముఖ్యపాత్రలు పోషించారు. సముద్రఖని విలన్‌గా నటించారు. ఈ నెల 12న ప్రపంచ వ్యాప్తంగా చిత్రం థియేటర్స్‌లో విడుదల కానుంది. ఇదివరకు విడుదలైన ఈ సినిమా టీజర్, సింగిల్స్, ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. మరో రెండు రోజుల్లో చిత్రం విడుదల కానుండడంతో ప్రచారాలు జోరుగా సాగిస్తున్నారు మేకర్స్. ఇటీవల 'సర్కారువారి పాట' చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సెన్సార్ వారు ఈ సినిమాకి యూ / ఏ సర్టిఫికెట్ జారీచేశారు. చిత్రం రన్ టైమ్ ను 2 గంటల 43 నిమిషాలకు సెట్ చేశారు. ఇక ఈ సినిమాకి వచ్చిన సెన్సార్ రివ్యూ అభిమానుల్ని ఖుషీ చేస్తోంది








## సరోగసీ ద్వారా కూతురికి జన్మ

### ఫోటో విడుదల చేసిన ప్రియాంక

స్టార్ కపుల్ ప్రియాంక చోప్రా-నికో జోనస్ ఎట్టకేలకు తమ కూతురి ఫొటోను ప్రపంచానికి పరిచయం చేశారు. అయితే తమ గారాల పట్టి ముఖం మాత్రం కనిపించకుండా కవర్ చేసేశారు. భర్త నిక్ జోనస్‌తోపాటు తన కూతురు మాల్టీ మేరీ చోప్రా జోనస్ ను పట్టుకుని తన గుండెకి హత్తుకుని మాతృత్వపు అనుభూతులు పొందుతూ దిగిన ఫొటోని ప్రియాంక ఇన్‌స్టాగ్రామ్‌లో రివీల్ చేసింది. ప్రస్తుతం ఈ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇందులో ప్రియాంక ఎమోషనల్ కామెంట్స్ చేశారు. వంద రోజులకుపైగా ఎన్‌ఐసీయులో గడిపిన తర్వాత ఎట్టకేలకు మా చిన్ని అమ్మాయి ఇంటికొచ్చింది అంటూ ప్రియాంక ఆనందాన్ని వ్యక్తం చేసింది. ప్రతి కుటుంబం ప్రయాణం ప్రత్యేకమైనది, దానికి ఒక నిర్ధిష్టమైన విశ్వాసం అసవరం. మాది కొన్ని నెలలు సవాలుగా సాగినప్పటికీ, పునరాలోచనలో స్పష్టంగా తెలుస్తుంది. ఇది ఎంతో విలువైనది. ప్రతి క్షణం పరిపూర్ణంగా ఉంటుంది అని పేర్కొంది. కూతురు తమ జీవితంలోకి వచ్చాక కలిగే ఫీలింగ్స్ మాటల్లో చెప్పలేమని ప్రియాంక పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో ప్రియాంక చోప్రా సరోగసీ ద్వారా బిడ్డకు జన్మనిచ్చింది. అయితే అప్పటినుంచి కూతురికి సంబంధించి ఏ అప్‌డేట్ ఇవ్వలేదు. దీంతో ప్రియాంక దంపతులు ఎందుకింత సీక్రెసీ మెయింటైన్ చేస్తున్నారని చాలామంది భావించారు. లాస్ ఏంజిల్స్ లోని సెడార్ సినాయ్ ఆసుపత్రుల్లో తమ పాప కోసం నిస్వార్థంగా పనిచేసిన ప్రతి ఒక్క డాక్టర్, నర్సు, స్పెషలిస్ట్ లకు ప్రియాంక ధన్యవాదాలు తెలిపారు. ఆసుపత్రి నుంచి ఇంటికి రావడంతో కూతురిని మదర్స్ డే సందర్భంగా ప్రపంచానికి పరిచయం చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రియాంక, నిక్ ప్రేమించుకుని 2018 డిసెంబర్‌లో వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ప్రియాంక చోప్రా హాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉంది. ఇట్స్ ఆల్ కమ్మింగ్ బ్యాక్ టూ మీ అనే హాలీవుడ్ చిత్రంలో నటిస్తుంది.



## తెలుగులోనూ దుల్కర్‌కు అభిమానులు

మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ పరిచయం అక్కర్లేని పేరు. 'ఓకే బంగారం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన దుల్కర్ 'మహానటి' సినిమాతో దగ్గరయ్యాడు. మహానటి తర్వాత ఈయన నటించిన ప్రతి సినిమా తెలుగులోనూ విడుదలవుతున్నాయి. ప్రస్తుతం ఈయన తెలుగులో హను రాఘవపూడి దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు. ఇదివరకే విడుదలైన ప్రచార చిత్రాలు, హీరో హీరోయిన్ల ఇంట్రడక్షన్ టీజర్‌లు సినిమాపై మంచి అంచనాలను పెంచాయి. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మెలోడి సాంగ్‌ను విడుదల చేశారు. 'ఓ సీతా .. వదలనిక తోడవుతా.. రోజంతా వెలుగులిడు నీడవుతా' అంటూ సాగే ఈ మెలోడియస్ పాట శ్రోతలను విపరీతంగా ఆకట్టు కుంటుంది. విశాల్ చంద్రశేఖర్ కంపోజ్ చేసిన ఈ పాటను తనే స్వయంగా ఆలపించాడు. అనంత శ్రీరామ్ సాహిత్యాన్ని అందించాడు. స్వప్న సినిమాస్ బ్యానర్‌పై స్వప్నదత్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. రష్మిక మందన్నా, మృనాల్ తాకూర్ కథానాయికలుగా నటిస్తున్నారు. ఇటీవలే విడుదలైన గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ చిత్రంలో లెఫ్టినెంట్ రామ్ పాత్రలో నటించగా మృనాల్ సీత పాత్రలో నటిస్తుంది. రష్మిక కాశ్మీరి ముస్లిం అమ్మాయిలా నటిస్తుంది.

## థియేటర్స్‌తో పాటు..ఓటిటిలో చిత్ర సందడి

మొన్నటిదాకా థియేటర్లలో 'ఆర్ఆర్ఆర్', 'కేజీఎఫ్' వంటి పెద్ద సినిమాలు సందడి చేశాయి. మే నెలలో మరిన్ని భారీ బడ్జెట్ సినిమాలు విడుదల కానున్న నేపథ్యంలో ఈ గ్యాప్‌లో చిన్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద బరిలోకి దిగుతున్నాయి. . అటు ఓటీటీలు కూడా కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ మీ అరచేతిలో అంటూ కొత్త సరుకుతో సిద్ధంగా ఉన్నాయి. మరి ఈ వారం అటు థియేటర్‌లో ఇటు ఓటీటీలో రిలీజ్ అవుతున్న చిత్రాలు, వెబ్‌సిరీస్‌ల సమాచారం విడుదలయ్యింది. సూపర్ స్టార్ మహేశ్‌బాబు, కీర్తి సురేశ్ జంటగా నటించిన తాజా చిత్రం 'సర్కారువారి పాట'. పరశురామ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మే 12న విడుదల కానుంది. ఇప్పటికే సినిమా నుంచి రిలీజైన ట్రైలర్, కళావతి సాంగ్స్ యూట్యూబ్‌ను షేక్ చేశాయి. మైత్రీ మూవీ మేకర్స్, జీఎంబీ ఎంటర్ టైన్మెంట్స్, 14 రీల్స్ ప్లస్ బ్యానర్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నారు. కీర్తి సురేశ్ హీరోయిన్‌గా నటించింది. టాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం జయేశ్ భాయ్ జోర్దార్. డైరెక్టర్ దివ్యాంగ్ ఠక్కర్ తెరకెక్కించిన ఈ మూవీ ప్రచార కార్యక్రమాలను పూర్తి చేసుకుని మే 13న విడుదలకు సిద్ధమైంది. భ్రూణహత్యల నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో అర్జున్ రెడ్డి హీరోయిన్ షాలిని పాండే హీరోయిన్‌గా నటించింది. ప్రముఖ బాలీవుడ్ నటులు బోమన్ ఇరానీ, రత్నాపాఠక్ షాలు ఈ సినిమాలో ప్రధాన పాత్రలు పోషించారు. యశ్‌రాజ్ ఫిలింస్ పతాకాంపై ఆదిత్య చోప్రా, మనీశ్ శర్మలు ఈ సినిమాను నిర్మించారు. చిన్న సినిమాగా వచ్చి బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్ల సునామీ సృష్టించిన చిత్రం ది కశ్మీర్గ్ ÷ల్స్. ఎలాంటి అంచనాలు లేకుండా మార్చి 11న విడుదలైన ఈ మూవీ రూ.250 కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాలీవుడ్ డైరెక్టర్ వివేక్ అగ్నిహోత్రి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, దర్శన్ కుమార్, పల్లవి జోషి ముఖ్య పాత్రల్లో నటించారు. థియేటర్లలో రికార్డులు బద్దలు కొట్టిన ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీని షేక్ చేసేందుకు రెడీ అయింది. తాజాగా కశ్మీర్ ఫైల్స్ ఓటీటీ రిలీజ్ డేట్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. జీ 5లో మే 13 నుంచి ప్రసారం చేస్తున్నట్లు వెల్లడించారు మేకర్స్. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ భాషల్లో కశ్మీర్ ల్స్ ఓటీటీలో అందుబాటులోకి రానుంది.



## నిర్మాత కొడాలి బోసుబాబు కన్నుమూత

టాలీవుడ్‌లో విషాదం చోటుచేసుకుంది. సీనియర్ నిర్మాత కొడాలి బోసుబాబు కన్నుమూశారు. ఏయన్నార్ తో 'రాగదీపం', ఏయన్నార్, కృష్ణలతో 'ఊరంతా సంక్రాంతి', కృష్ణతో 'ప్రజాప్రతినిధి', శోభన్ బాబు తో 'జీవనరాగం', దాసరి తో 'పోలీస్ వెంకటస్వామి' తదితర చిత్రాలు నిర్మించిన ఆయన ఆదివారం గుండెపోటుతో హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. ఆయనకు 66 ఏళ్లు. దర్శక రత్న దాసరికి ఆయన దూరపు బంధువు. దాసరి పద్మకు సోదరుడి వరుస. దాసరి చిత్రాలకు ప్రొడక్షన్ మేనేజర్‌గా పని చేసిన బోసుబాబు ఆయన ఆశీస్సులతోనే నిర్మాతగా మారారు. బోసుబాబుకు భార్య, నలుగురు పిల్లలు. బోసుబాబు మృతికి పలువురు టాలీవుడ్ సినీ ప్రముఖులు తమ సంతాపం తెలియచేశారు.

## పోస్టులన్నీ డిలీట్ చేయండి: విశ్వక్ సేన్ వినతి



టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తున్నాడు. ఇటీవలె ఆయన నటించిన సినిమా 'అశోకవనంలో అర్జున కళ్యాణం'ప్రమోషన్స్ కోసం చేసిన ప్రాంక్ వీడియో నెట్టింట ఎంతటి దుమారాన్ని సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సినిమాకు ముందే బజ్ క్రియేట్ చేసిన ఈ చిత్రం ఇటీవలె విడుదలై మంచి సక్సెస్‌ని సొంతం చేసుకుంది. అయితే థియేటర్స్‌లో ఉండగానే ఈ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్‌పై ఇప్పటికే పలు వార్తలు దర్శనమిస్తున్నాయి. ఓ ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో ఈ సినిమా పలానా తేదీన విడుదలవుతుందంటూ నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా వీటిపై విశ్వక్‌సేన్ స్పందించాడు. నిజానికి ఓటీటీ రిలీజ్ డేట్‌పై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. నాకు కూడా ఓటీటీ రిలీజ్ డేట్ తెలియదని, ఫిక్స్ అయిన వెంటనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పాడు. ఇలాంటి రూమర్స్ వల్ల కొందరు ప్రేక్షకులు థియేటర్స్ వెళ్లకుండా వాయిదా వేసుకుంటారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com